క్లుప్తంగా

దక్షిణామూర్తికి పంచామృత అభిషేకాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామివారి ఆలయం వద్ద గురువారం దక్షిణామూర్తికి పంచామృతఅభిషేకాలు, విశేష అర్చన నిర్వహించారు. మల్లేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలోని దక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం విశేషంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మల్లేశ్వరశాస్త్రి పర్యవేక్షణలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించగా, ఉభయ దాతలు, భక్తులు పాల్గొన్నారు.

ఆఫ్రికాలో వ్యాపార అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆఫ్రికాలో ఉన్న అపార అవకాశాలు, వ్యూహాత్మక ప్రయోజనాలను వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్) ఏపీ–తెలంగాణ హెడ్ మచ్చా దినేష్‌బాబు అన్నారు. నగరంలోని హోటల్ నోవాటెల్‌లో ఆఫ్రికాలో వ్యాపార అవకాశాలపై రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. ఈ సదస్సులో దినేష్‌బాబు ఆఫ్రికాలోని అవకాశాలతో భారతీయ వ్యాపారాలను అనుసంధానం చేయడంపై అవగాహన కల్పించారు. అక్కడ వ్యాపార కార్యక్రమాలు నిర్వహించడం వలన కలిగే ప్రయోజనాలు, అంతర్జాతీయ మార్కెట్‌లో వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడాన్ని తెలిపారు. సమావేశంలో ఎరైజ్ ప్రతినిధులతో పాటు, పలువురు ఔత్సాహిక వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ



భవానీపురం(విజయవాడపశ్చిమ): మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి కేంద్రీకరించాలని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దాసరి కాశీ విశ్వనాథ్ విద్యార్థులకు సూచించారు. జవ్వాది అప్పారావు–సావిత్రమ్మల కుమారుడు జవ్వాది సూర్యనారాయణ(రుద్రయ్య) హైమావతి ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 13వ వార్షికోత్సవం సందర్భంగా విద్యాధరపురం 45వ డివిజన్ పరిధిలోని శ్రీకామాక్షి ఏకాంబరేశ్వర కల్యాణమండపంలో గురువారం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు జవ్వాది సూర్యనారాయణ(రుద్రయ్య) అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీఐ కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ పుష్కర కాలంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు అభినందనీయులన్నారు. ట్రస్ట్‌కు ఉచిత సేవలు అందిస్తున్న చార్టర్డ్ అకౌంటెంట్ పి.ఇందిరా రమణమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జవ్వాది అరవింద్‌కుమార్, కోనా శ్రీహరి సత్యనారాయణ, జి.దివ్య నారాయణ, ధనాలకోట శ్రీనివాస్, కె.శివ భవన్నారాయణ, గానుగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): రోడ్డు దాటుతున్న వృద్ధుడిని బైక్ ఢీ కొనడంతో తీవ్రగాయాలైన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట బంకా కామరాజు వీధికి చెందిన గోనుగుంట్ల వీరాస్వామి(60) వన్‌టౌన్‌లో జ్యూస్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న తరుణంలో చిట్టినగర్ వైపు నుంచి కొత్తపేటకు వెళ్తున్న బైక్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో వీరాస్వామికి గాయాలు కాగా గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్త సేకరణ



భవానీపురం(విజయవాడపశ్చిమ): స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కంపేనియన్‌షిప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రక్తదాన శిబిరం నిర్వాహకులు షబ్బీర్, షేక్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది తలసేమియా ఫ్రీ అమరావతి అనే కాన్సెప్ట్‌తో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. ఆర్గనైజేషన్ డైరెక్టర్ ఇబ్రహీం, నయీం తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు

పటమట(విజయవాడతూర్పు): నియోజకవర్గ వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలను వాడవాడలా గురువారం వైభవంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వీఎంసీ ప్రధాన కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విభిన్న శాఖల్లో ప్రతిభావంతులకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ, ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థులు నగర మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్లు రహమతున్నీసా, షాహినా సుల్తానా, ఉమ్మడి చంటి, సత్తిబాబు, అడిషనల్ కమిషనర్లు డాక్టర్ ఏ మహేష్, కె.వి.సత్యవతి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రత్నావళి, డెప్యూటీ కమిషనర్ సృజన, అకౌంట్స్ ఆఫ్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు

కలెక్టరేట్‌లో స్వాతంత్య్ర వేడుకలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సృజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, డీఆర్వో వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ భవానీ శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఎన్డీయే కార్యాలయంలో..

భవానీపురంలో క్రాంబే రోడ్డులోని ఎన్డీయే కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వై.సుజనా చౌదరి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పశ్చిమంలో వేడుకలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక పంజా సెంటర్‌లో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ.. జాతీయ నేతల స్ఫూర్తిని అందరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర, జిల్లా నగర సీనియర్ నాయకులు బాజీ బాబా, రుద్రపాటి కుమార్, గురుమహంతు మహేష్, అప్సర్, భాషి, జోజి, గాలి దుర్గారావు, కరీం, నవీన్, అహ్మద్, క్వాలిటీ ఖాదర్, గాలి నాగరాజు, వినోద్, స్రవంతి శంకర్ రెడ్డి, ఆర్కే రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రజాపతి, కర్రీ గౌరీ, అశోక్, పల్లె బాబు, జే ఆనంద్, లాజర్, ఏనుగుల సునీల్, అబ్దుల్ గని, గురుమూర్తి, నవీన్, దుక్కా భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

పాతబస్తీలోని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ దోనేపూడి రామాంజనేయశర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంయుక్త సంచాలకులు డాక్టర్ సుమలత, డాక్టర్ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కేబీఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మాజీ ఎడిట్ మేనేజర్ సీఆర్ మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, కోశాధికారి కె.రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. పంజా సెంటర్‌లోని ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పశ్చిమ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజా, కార్యదర్శి గాంధీ, కోశాధికారి మునువార్, సభ్యులు ఫిరోజ్, చోటుహుస్సేన్, భాషా, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో జరిగిన వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బచ్చు వెంకటప్రసాద్, వెలంపల్లి రాఘవనరసింహరావు పాల్గొన్నారు.

పోతిన మహేష్ ఆధ్వర్యంలో..

కొత్తపేట కోమలవిలాస్ సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ నేత పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పోతిన మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాట్నూరు శ్రీనివాసరావు, నూనె సోమశేఖర్, తవ్వా మారుతి, కొరగంజి వెంకటరమణ, షేక్ అమీర్ బాషా, పాస్టర్ ప్రభుదాస్, సిగ్నంశెట్టి రాము గుప్తా ,షేక్ షాహినా, సాబిన్కర్ నరేష్, తమ్మిన అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు నరహరిశెట్టి నరసింహారావు వివిధ ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, ఇర్ఫాన్, పడిగపాటి చైతన్యరెడ్డి, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణ, నాయకులు గుండె సుందర్‌పాల్, కొనకళ్ల విద్యాధరరావు, శీరం వెంకట్రావు, మజ్జి శ్రీను, గురుమహంతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ డివిజన్‌లో వేడుకలు...

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైల్వే మినీ స్టేడియంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ డీఎస్‌సీ వల్లేశ్వర బి.టి.తో కలిసి ఆర్‌పీఎఫ్ బలగాలు, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్, జాక్ అండ్ జిల్ స్కూల్, ఎస్‌కేపీవీ స్కూల్ చిన్నారుల కవాతును పరిశీలించి వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విజయవాడ డివిజన్ ప్రెసిడెంట్ డాక్టర్ వర్షా పాటిల్ జాక్ అండ్ జిల్ స్కూల్‌లో జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం రైల్వే హాస్పిటల్‌ను సందర్శించి రూ.8 లక్షల విలువైన అధునాతన ఆర్థోపెడిక్ మిషన్‌లతో ఆపరేషన్ థియేటర్ టేబుల్‌ను అందజేశారు.

భవానీపురంలో..

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్‌లోని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో సందడి చేశారు. సంభవ్‌నాథ్ రాజేంద్ర సూరి జైన్, శ్వేతాంబర్ ట్రస్ట్ ప్రెసిడెంట్ సోలంకి రాజేంద్రకుమార్‌లు జెండా ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమాన్ని సంస్థ ప్రిన్సిపాల్ జె సునీత నిర్వహించారు. విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో కరస్పాండెంట్ బెజవాడ రాజారావు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా సెక్రటరీ శ్యామ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న, ఎన్‌సీసీ విద్యార్థులు పతాకానికి వందనం చేశారు. భవానీపురం లారీ స్టాండ్‌లో జయహో సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ, సెక్రటరీ సీహెచ్ రమాదేవి, ట్రెజరర్ బి.ఆంజనేయరాజు జాతీయ జెండా ఎగురవేశారు. పిల్లలకు నోట్ బుక్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని భవానీపురం లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు కామా దేవరాజు, రఫీ, బొమ్ము మధు, పిట్టల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. భవానీపురం శివాలయం రోడ్‌లోని నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఎమ్ రమేష్ పాల్గొని జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో స్కూల్ జడ్‌పి శివారెడ్డి, డీన్ శ్రీకాంత్, ఏజీఎమ్ కేశవరాజు, ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ తహసీల్దార్ కార్యాలయంలో డెప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు వెన్నెల, సాహితి, అరుణ, బేబి, రాజేష్, సుధా, ఇందిర, విజయలక్ష్మి పాల్గొని జెండా వందనం చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై స్వాతంత్య్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. దుర్గగుడి ఈవో కె.ఎస్.రామరావు దుర్గమ్మ, భారతమాత, గాంధీజీ చిత్రపటాలకు వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణాల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్‌డీ, ప్రసాద్, ఈఈలు కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, ఏఈవోలు వెంకటరెడ్డి, ఎస్.రమేష్‌బాబు, చంద్రశేఖర్, సుధారాణి, వైదిక కమిటీ సభ్యులు రంగావజ్జుల శ్రీనివాసశాస్త్రి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాలప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ది కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆవిష్కరించారు. ఎండీ కొల్లి ఈశ్వర బాబు, సమితి అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు.

నిస్వార్థ సేవే నిజమైన దేశభక్తి

విజయవాడస్పోర్ట్స్: నిస్వార్థంగా సేవ చేయడమే నిజమైన నిజమైన దేశ భక్తి అని విజయవాడ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎ.సత్యానందం తెలిపారు. విజయవాడ సివిల్ కోర్టుల ప్రాంగణంలోని బెజవాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బీబీఏ అధ్యక్ష కార్యదర్శులు కొత్త చంద్రమౌళి, అరిగల శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో..

విజయవాడస్పోర్ట్స్: జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీసీపీలు గౌతమిశాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, ఏడీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు. డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనరేట్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో డీటీసీ ఎం.పురేంద్ర పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మోటారు వాహన తనిఖీ అధికారులు ఆర్.ప్రవీణ్, వెంకటేశ్వరరావు, శివరామగౌడ్, ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం.రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గొల్లపూడి అంబేడ్కర్ హైస్కూల్‌లో..

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా అకాడమీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో అంబేడ్కర్ యువజన సంఘం పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ ఈస్ట్ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ జీ రాజేంద్ర ప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్ కె.రవికుమార్, ఎన్‌వీపీఎస్ ప్రసాద్, కె.శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవానీపురం హౌసింగ్‌బోర్డ్‌కాలనీలోగల అసోసియేషన్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షుడు సూరిశెట్టి వెంకటేశ్వరరావు జెండా ఎగురవేశారు. ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటేశ్వర్లు, పీ పట్టాభిరామారావు, కార్యదర్శి సందక కృష్ణ, ట్రెజరర్ యెనిగళ్ల సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు దేవరకొండ శేషగిరిరావు, సలహాదారు ఆవంచ వేణుగోపాల రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యాక్స్‌విజన్ ఐ హాస్పిటల్ సిబ్బంది పెన్షనర్స్‌కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న వీఎంసీ మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర అధికారులు

దేవదాయ శాఖ కార్యాలయంలో..

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎందరో స్వాతంత్య్ర సమర యోధుల ప్రాణత్యాగాలు, అహింసా మార్గంలో సాగిన ఉద్యమం ద్వారా సాధించుకున్న స్వేచ్ఛ, స్వాతంత్య్ర ఫలాలను అందుకున్న మనం దాని విలువను తెలుసుకుని మెలగాలని రాష్ట్ర దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ పేర్కొన్నారు. గొల్లపూడిలోని దేవదాయ శాఖ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదనపు కమిషనర్ టి.చంద్రకుమార్, చీఫ్ ఇంజినీర్ జీవీఆర్ శేఖర్, ఈఈ గంగయ్య, స్థపతి పరమేశ్వరప్ప, జేసీ ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్, డీసీ రత్నరాజు, ఉప కమిషనర్ శోభారాణి, దేవదాయ శాఖ మంత్రి అంతరంగిక కార్యదర్శి కె.ఎస్.వివేక్ పాల్గొన్నారు. టెక్నికల్ ఆఫీసర్ భవిరి రవి సమన్వయకర్తగా వ్యవహరించగా సాయికుమార్, యానాపు రత్నరాజు దేశభక్తి గీతాలు ఆలపించారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ సత్యనారాయణ, అధికారులు



కేబీఎన్ కళాశాలలో యోగా విద్యార్థుల విన్యాసాలు



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సృజన, జేసీ నిధి మీనా



పోలీస్ కమిషనరేట్‌లో గౌరవ వందనం చేస్తున్న సీపీ రాజశేఖరబాబు, పోలీస్ అధికారులు



విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ భవానీశంకర్, సిబ్బంది



పంజా సెంటర్‌లో జెండా ఆవిష్కరించిన షేక్ ఆసిఫ్ తదితరులు



వేడుకల్లో మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పోతిన మహేష్



భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో..



పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో..



వేడుకల్లో ఈవో రామరావు, ఆలయ అధికారులు



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



బీజేపీ కార్యాలయంలో న్యాయమూర్తి సత్యానందం తదితరులు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్

చుక్కలనంటిన పూల ధరలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని పూల ధరలు అమాంతం పెరిగిపోయాయి. శ్రావణ శుక్రవారం అందులోనూ వరలక్ష్మి వ్రతం కావడంతో ఇళ్లలో ప్రత్యేక పూజలు, ఇతర వ్రతాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఆ క్రమంలో గురువారం మార్కెట్‌కు నగర వాసులు బారులు తీరారు. నగరంలోని రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ పూల మార్కెట్‌లో కిలో కనకాంబరాలు రూ.1200లు పలకగా రెండు రోజుల క్రితం అవే పువ్వులు కేవలం రూ.400లకు మాత్రమే విక్రయించారు. మల్లెపూలు కేజీ మంగళవారం రూ.200 పలకగా గురువారం రూ.1200, సన్నజాజులు రూ.800లకు పెరిగాయి. చామంతి, గులాబీ 400లకు విక్రయించారు. బంతిపువ్వులు రూ.100లు, హైబ్రీడ్ గులాబీ వంద పూలు 200లకు విక్రయించారు. దండల ధరలు సైతం అమాంతం పైకెక్కి కూర్చున్నాయి.

పండ్ల ధరలకు రెక్కలు

మార్కెట్‌లో పండ్ల ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. బుధవారం సాధారణ అరటిపండ్లు డజను రూ.50లకు విక్రయించగా వాటిని గురువారం రూ.70లకు, ద్రాక్ష కిలో రూ.150, ఆపిల్ ఒకటి 15 నుంచి రూ.20 పలికింది. పెరిగిన ధరలతో వినియోగదారులు బెంబేలెత్తారు.



హోల్‌సేల్ పూల మార్కెట్‌లో వినియోగదారుల రద్దీ

కిటకిటలాడిన మార్కెట్లు

నగరంలోని పండ్లు, పూలు, ఇతర పూజా సామగ్రిని విక్రయించే మార్కెట్లు కిటకిటలాడాయి. వన్‌టౌన్‌లోని రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ మార్కెట్, కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్, వన్‌టౌన్ మార్కెట్లు, బీసెంట్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచే నగర వాసులు పోటెత్తారు. హోల్‌సేల్ పూల మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు పావు గంట వరకు సమయం పట్టిందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్ష్మి రూపుల కొనుగోళ్ల కోసం శివాలయంవీధిలోని బంగారు దుకాణాలన్ని కళకళలాడాయి. వస్త్రాలతలోనూ వినియోగదారుల హడావుడి కనిపించింది. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించింది.

సమాజంలో గురువుల పాత్ర అపూర్వం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సమాజంలో గురువుల పాత్ర అపూర్వమని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షుడు అన్నం రామకృష్ణారావు అన్నారు. కొత్తపేట హిందూహైస్కూల్‌లో 20 సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం ఆ పాఠశాల ప్రాంగణంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నం రామకృష్ణారావు మాట్లాడుతూ ముగ్గురు విద్యార్థులతో నూట పదిహేడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన కొత్తపేటలోని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ నేడు సుమారు 13 వేల మంది విద్యార్థులు, 800 మంది అధ్యాపక సిబ్బందితో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరించారు. గత పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన 14 మంది పాఠశాల ఉపాధ్యాయులను పాలకవర్గ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కేఎల్వీ మోహనరావు, పాలకవర్గ సభ్యులు, వీజీఎస్ పబ్లిషర్స్ అధినేత శ్రీరాం రామారావు, కమిటీ ప్రముఖులు పాల్గొన్నారు.



- చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఏకాదశిని పురస్కరించుకుని చిట్టినగర్‌లో వేంచేసిన శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలో భోగ శ్రీనివాసునికి పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ జరిగాయి. ఆలయ అర్చకులు రామరత్నమాచారి మూలవిరాట్‌కు తులసీ దళార్చన నిర్వహించారు.